ధ్యానంపై విద్యార్థులకు అవగాహన

ధారూరు, ఫిబ్రవరి 17: మండల పరిధిలోని అంతారం, మోమిన్‌కలాన్, మోమిన్‌ఖుర్దు, నాగారం గ్రామాల్లోని పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులకు ధ్యానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ధ్యాన ప్రచార కార్యదర్శి బంగ్లా అంజనేయ రెడ్డి, ధ్యాన ప్రచారకర్త నవీన్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికీ ధ్యానం ఎంతో ఉపయోగమని, విద్యార్థులు రోజూ 15 నిమిషాలు ధ్యానం చేయాలన్నారు. కార్యక్రమంలో పిరమిడ్ సంస్థ సభ్యులు వేణుబాలకృష్ణారెడ్డి, గుండం శైలజ, శోభిత, శ్రీనివాస్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పీఎం కిసాన్ ఆధార్ లింక్ తప్పనిసరి

దోమ,ఫిబ్రవరి 17 : పీఎం కిసాన్ 16వ విడత నిధులు త్వరలో విడుదల కానున్న సందర్భంగా బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్ లింక్ చేయని రైతులు వెంటనే ఆ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని దోమ మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు రైతులు బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్ లింక్ చేసుకొని లబ్ధి పొందాలని ఏవో ప్రభాకర్‌రావు కోరారు.

IN THE COURT OF THE HON"BLE JUNIOR CIVIL JUDGE: VIKARABAD DISTRICT, AT: PARGI
I.A. No. 886 of 2022 In O.S. NO.156 OF 2006
BETWEEN:
Smt. Kamala shamantha ...Petitioner/Pet/Plaintiff
AND
Kamala Srisaialam & others ...Respondents/Res/Defendants
To,
1.Smt. K. Veramani W/o Late K. Srisailam (R17to21) Aged about 60 years, occ: House Wife, **2.**Smt. K. Anitha D/o Late K. Srisailam Aged bout 44 years, occ: House Hold **3.**Smt. K. Kavitha D/o Late K. Srisailam Aged bout 40 years, occ: House Hold **4.**K. Sandeep S/o Late K. Srisailam Aged bout 37 years, occ: House Hold **5.**Smt. Saritha D/o Late K. Srisailam Aged bout 34 years, occ: House Hold All are R/o Chanugomul Village, Pudur Mandal, Vikarabad District.
Please take notice that the above Petition is posted to 22-2-2024 for your appearance. You are hereby summoned to appear before the above Hon'ble Court on 22-2-2024 by 10-30 A.M. in person or through an Advocate to answer the claim, failing which the matter will be heard and decided in your absence.
(By Order of the Hon'ble Court)
Sd/- **D. SANGAPPA,** B.Sc., LL.B.Advocate
Flat No. 103, Sri Venkata Sai Nilayam, Plot No. 149, Snehita Hills, Phase-I, Peeramcheru, Near PBEL City, Bandlaguda Jagir Municipal Corporation, Gandipet Mandal, R.R. Dist. 500 086. T.S.
E-mail: sangappa5979@gmail.com,
Cell: 9666135775

IN THE COURT OF THE HON"BLE JUNIOR CIVIL JUDGE: VIKARABAD DISTRICT, AT: PARGI
I.A. No. 189 of 2019 In I.A. No.45 of 2018 In O.S. NO.156 OF 2006
BETWEEN:
Smt. Kamala shamantha ...Petitioner/Pet/Plaintiff
AND
Kamala Srisaialam & others ...Respondents/Res/Defendants (R-12)
To,
Sudha Kirthy W/o Mallesh Aged about 37 years, occ; Agriculture R/o Singappa Gudem H/o Nyalata Village, Chevella mandal, R.R.District.
Please take notice that the above Petition is posted to 22-2-2024 for your appearance. You are hereby summoned to appear before the above Hon'ble Court on 22-2-2024 by 10-30 A.M. in person or through an Advocate to answer the claim, failing which the matter will be heard and decided in your absence.
(By Order of the Hon'ble Court)
Sd/- **D. SANGAPPA,** B.Sc., LL.B. Advocate
Flat No. 103, Sri Venkata Sai Nilayam, Plot No. 149, Snehita Hills, Phase-I, Peeramcheru, Near PBEL City, Bandlaguda Jagir Municipal Corporation, Gandipet Mandal, R.R. Dist. 500 086. T.S.
E-mail: sangappa5979@gmail.com,
Cell: 9666135775
Dt.17-02-2024

PUBLIC NOTICE
The general public are hereby informed that our client SRI.BOMAGANI GANESH, S/o.BOMAGANI VENKATAIAH, aged about 39 years, Occ: Business, R/o. H.No. 3-16-106/3/A, Amberpet, Ramanthapur, Hyd, T.S–013., intends to purchase **Open Land Bearing Plot No. 218, admeasuring 240 Sq. Yards or equivalent to 200.66 Sq.Mtr, in Sy.No. 95/2, Situated at Injapur Village, Abdullapurmet Revenue Mandal, R.R.Dist,** Under Turkayamjal Municipality, Within the jurisdiction of the Sub-Registrar, Vanasthalipuram from its lawful owner SRI. BHASKARUNI VENKATA SUBBA RAO, S/o. HANUMANTHA RAO, aged about 67 Years, Occ: Retd. Employee, R/o. Plot No. 179, Flat No. 101, Kalyan Nagar, Phase-3, Hyd-018, TS., who having acquired the same from his wife SMT. B. V. PADMAVATHI, WIFE OF SRI. B. V. SUBBA RAO, through a registered Gift Deed Document No.11797 of 2023, Book-I, Dt:04-10-2023, Registered at S.R.O. Vanasthalipuram and further intending to transfer of said property in due course.
Therefore, the general public are hereby informed that if any person/persons having any claim/objection whatsoever in respect of the above said purchase of **property i.e., Open Land Bearing Plot No. 218, admeasuring 240 Sq. Yards or equivalent to 200.66 Sq.Mtr, in Sy.No. 95/2, Situated at Injapur Village, Abdullapurmet Revenue Mandal, R.R. Dist,** may put forth the same with the undersigned within Seven (7) days from the date of this publication along with documentary proof. If no claims are received, our clients shall proceed with the sale transaction/sale deed and no claims shall be entertained thereafter.
Sd/- E. AMARENDER, Advocate
O/o.2-3-692/1/D/68/B, Durga Nagar, Amberpet, Hyderabad-013.
Cell No.9963386423, 8099387161

బహిరంగ ప్రకటన
సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ **శ్రీమతి చిట్టపు పద్మమ్మ, భర్త చిట్టపు రామ్‌రెడ్డి,** వయస్సు: 48, వృత్తి: వ్యవసాయం, R/o. H.No. 1-5/1, చందానగర్, మొయినాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లావారు తెలంగాణ, వికారాబాద్ జిల్లా, తాండూర్ మండలం, వీరారెడ్డిపల్లి గ్రామం వద్దగల **ఎ. 2.00 గుంటల విస్తీర్ణం, సర్వే నం. 84/ఇ** కలిగిన భూమిని **బైటిల్ డీడ్/ఇ-పాస్‌బుక్ నం. T07160180364 మరియు భాతా నం. 60377** ప్రకారం దాని యజమాని: **శ్రీ కొత్తపేట శ్రీనివాస్, తండ్రి కొత్తపేట చంద్రప్ప,** వయస్సు: 38, వృత్తి: వ్యవసాయం, R/o. H.No. 3-82, సిరిగిరిపేట గ్రామం, తాండూర్ మండలం, వికారాబాద్ జిల్లావారి నుండి కొనుగోలు చేయుటకు ఒప్పందం కుదుర్చుకున్నారు. అమ్మకం ఒప్పందానికి సంబంధించి నా క్లయింట్ పై యజమానికి పాక్షిక మొత్తాన్ని చెల్లించారు మరియు ఇపుడు నా క్లయింట్ మిగిలిన బ్యాలన్స్ అమ్మకం ప్రతిఫలం మొత్తాన్ని చెల్లించుటకు మరియు దాని యజమాని నుండి దానిని కొనుగోలు చేయుటకు ఉద్దేశిస్తున్నారు. దిగువ షెడ్యూల్ భూమికి సంబంధించి ఎవరైనా వ్యక్తి లేదా వ్యక్తులు ఏవేని అభ్యంతరాలు/ ప్రయోజనం, క్లెయిమ్‌లు కలిగి ఉంటే, ఏవేని సంబంధిత డాక్యుమెంట్ల రుజువుతో సహా ఈ ప్రచురణ తేదీ నుండి 7 రోజులలోగా నన్ను సంప్రదించవల్సిందిగా ఇందుమూలముగా తెలియజేయడమైనది. ఈ ప్రచురణ జారీచేసిన తరువాత 7 రోజులలోగా ఏ విధమైన అభ్యంతరాలు/మూడవ పార్టీ క్లెయిమ్‌లు అందనట్లయితే, నా క్లయింట్ దిగువ షెడ్యూల్ భూమికి సంబంధించి అమ్మకం లావాదేవీతో ముందుకు సాగుతారు. ఆ తరువాత ఎటువంటి అభ్యంతరాలు, మూడవపార్టీ క్లెయిమ్‌లు అనుమతించబడవు.
షెడ్యూల్
తెలంగాణ, వికారాబాద్ జిల్లా, తాండూర్ మండలం, వీరారెడ్డిపల్లి గ్రామం వద్దగల ఎ.2.00 గుంటల విస్తీర్ణం, సర్వే నం. 84/ఇ కలిగిన వ్యవసాయ భూమి యావత్తూ మరియు **సరిహద్దులు:** ఉత్తరం: తిప్పమ్మ భూమి, దక్షిణం: బల్ల ఈశ్వరమ్మ భూమి, తూర్పు: బాబు నాయక్ వ్యవసాయ భూమి & రోడ్, పడమర: పెద్దకుర్వ పెంటప్ప వ్యవసాయ భూమి.
సం/- బి. రవికుమార్, అడ్వకేట్
R/o. H.No. 6-7-56, వడ్డెరగల్లీ, తాండూర్, వికారాబాద్ జిల్లా, తెలంగాణ. సెల్ నం. 9949013215

దార్శనికుడు కేసీఆర్

కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పరిగి, ఫిబ్రవరి 17 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దార్శనికుడని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ జన్మదినం సందర్భంగా శనివారం పరిగిలోని తమ నివాసంలో మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణను దేశంలోనే అనేక రంగాల్లో అగ్రభాగాన నిలిపిన నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. సాధించిన తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు శ్రమించారని, అభివృద్ధితోపాటు పేదల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. 33 జిల్లాల ఏర్పాటుతో పరిపాలనను ప్రజల దగ్గరకు తీసుకువెళ్లడంతోపాటు జిల్లాకు ఒక మెడికల్ కళాశాల ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. వ్యవసాయంతోపాటు అన్ని రంగాలకు 24 గంటలు నాణ్యమైన కరెంటు అందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎ.సురేందర్, నాయకులు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మంగు సంతోష్, కౌన్సిలర్లు నాగేశ్వర్, కృష్ణ, వెంకటేశ్, బీఆర్ఎస్ నాయకులు బి.రవికుమార్, శ్రీను, మీర్ తాహెర్ అలీ, అబ్దుల్ బషీర్, జంగయ్య, చుక్కయ్య, రాజు, ఆసిఫ్, యూసుఫ్ పాల్గొన్నారు.

తాండూరు నియోజకవర్గంలో..

తాండూరు : బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలు శనివారం తాండూరు నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. తాండూరు పట్టణం, తాండూరు, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్ మండలాల్లో గులాబీ పార్టీ శ్రేణులు కేక్‌లను కట్‌చేసి సేవా కార్యక్రమాలు చేశారు. మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సూచనల మేరకు జిల్లా దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దీప, బీఆర్ఎస్ నేతలు విఠల్‌రెడ్డి, రాజుగౌడ్, నర్సిరెడ్డి, కోహిర్ శ్రీనివాస్, శ్రీనివాస్‌చారి, వెంకట్‌రెడ్డి, రాఘవేందర్, సంతోశ్, పి.నర్సింహులు, మండల, పట్టణ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

బొంరాస్‌పేట..

బొంరాస్‌పేట : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను శనివారం బొంరాస్‌పేట మండలంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో పార్టీ నాయకులు కేక్‌కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోట్ల యాదగిరి, వైస్ ఎంపీపీ శ్రావణ్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీలు నారాయణరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ఎంపీటీసీ తిరుపతయ్య, పార్టీ నాయకులు మహేందర్‌రెడ్డి, రామునాయక్, రామకృష్ణయాదవ్, రవిగౌడ్, నర్సింహులు, నెహ్రూనాయక్ పాల్గొన్నారు.

మర్పల్లి : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మండలంలోని మర్పల్లి, బూచన్‌పల్లి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు కేక్ కట్‌చేశారు. అనంతరం ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు పాల్గొన్నారు.

ధారూరు : ధారూరు మండల కేంద్రంతో పాటు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ధారూరు, అవుసుపల్లి, మోమిన్‌ఖుర్దు, తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు కేక్ కట్‌చేశారు. అనంతరం ధారూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, అవుసుపల్లి పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ధారూరు మండల అధ్యక్షుడు రాజూనాయక్, ప్రధాన కార్యదర్శులు అంజయ్య, మాజీ మండల అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు చంద్రమౌళి, సంతోష్‌కుమార్, జయపాల్‌రెడ్డి, అంజయ్య, రవీందర్‌నాయక్, చిన్నయ్యగౌడ్, చెన్నయ్యగౌడ్, సుదర్శన్, లక్ష్మయ్య, గోవిందరాజ్‌గౌడ్, యాదయ్య, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

పెద్దేముల్ : మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో శనివారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రావణ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు ముజీబ్, పాండు, ఇబ్రహీం, నాగేందర్, అనంతయ్య, మారుతి, గోపాల్‌రెడ్డి, రత్నయ్య, యేసు, బాలప్ప, సెజాద్, గౌస్ పాల్గొన్నారు.

తాండూరు: కేసీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

మాజీ ఎమ్మెల్యే ఆనంద్ నివాసంలో..

వికారాబాద్, ఫిబ్రవరి 17 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినం సందర్భంగా వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆనంద్ తన నివాసంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి జరుపుకొన్నారు. వికారాబాద్ మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామంలో సబితానంద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో ప్రజలకు వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో సబితానంద్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ సబిత, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు రాంరెడ్డి, కౌన్సిలర్లు నవీన్‌కుమార్, అనంత్‌రెడ్డి, సర్పంచ్‌లు కమాల్‌రెడ్డి, వెంకటేశం, ఆంజనేయులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఘనంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్న ప్రజాప్రతినిధులు



బొంరాస్‌పేటలో కేక్‌కట్ చేసి సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

మర్పల్లి : బుచన్‌పల్లిలో కలిసి కేక్ కట్‌చేసి వేడుకలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు

ధారూరులో కేక్ కట్ చేసి, స్వీట్స్ తినిపించుకుంటున్న నాయకులు

ధారూరు : మోమిన్‌ఖుర్ధు గ్రామంలో..

తాండూరు: కేసీఆర్ బర్త్‌డే సందర్భంగా జిల్లా ఆస్పత్రిలో అల్పాహారం అందిస్తున్న నేతలు

సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పూడూరు, ఫిబ్రవరి 17: నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ముందుకెళ్తామని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి తెలిపారు. శనివారం పూడూరు మండలం ఎన్కెపల్లి గ్రామంలో రూ.9లక్షలు, చెంచుపల్లి గ్రామంలో రూ.5లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చనున్నట్లు తెలిపారు. త్వరలోనే 200 యూనిట్ల విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ పంపిణీ వచ్చే నెల నుంచి అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ నెలలో పార్లమెంట్ ఎన్నికలు జరుగనున్నాయని ఈ ఎన్నికల బరిలో జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి పోటీ చేయనున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో ఉంటూ ప్రభుత్వ పథకాలను వివరించాలని సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సొసైటీ చైర్మన్ సతీశ్‌రెడ్డి, ఎంపీటీసీ సురేందర్, మాజీ చైర్మన్ రఘునాథ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచులు జె.రాములు, పెంటయ్య, నరేందర్, ఎస్.శ్రీనివాస్, బి.రవి, వీరేశం, అజీంపటేల్, బాలమణి ఉన్నారు.

సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవ ర్యాలీ

పరిగి, ఫిబ్రవరి 17 : పరిగి పట్టణంలో శనివారం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. సేవాలాల్ మహరాజ్ ఊరేగింపు పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగింది. ఈ ఉత్సవాల్లో వికారాబాద్ జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. సేవాలాల్ మహరాజ్ చూపిన మార్గంలో నడుస్తూ గిరిజనులు మరింత అభ్యున్నతి సాధించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, బీఆర్ఎస్ నాయకులు కొప్పుల అనిల్‌రెడ్డి, గిరిజన నాయకుడు రాములునాయక్, సీనియర్ నాయకులు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సేవ్య, హరిలాల్, శంకర్, రఘు, పాండు తదితరులు పాల్గొన్నారు.



ఉత్సవాల్లో పాల్గొన్న జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, ఎమ్మెల్యే

రూ.9.91 లక్షలకు టెంకాయల వేలం

బొంరాస్‌పేట, ఫిబ్రవరి 17 : దుద్యాల మండలంలోని పోలేపల్లి ఎల్లమ్మ దేవాలయం ప్రాంగణంలో శనివారం టెంకాయల వేలం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఒక సంవత్సరం పాటు టెంకాయలు అమ్ముకునేందుకు వేలం పాట నిర్వహించగా కోస్గి మండలం మీర్జాపూర్ గ్రామానికి చెందిన నర్సింహులు రూ.9.91 లక్షలకు టెంకాయల వేలాన్ని దక్కించుకున్నారు. ఇది గత ఏడాది కంటే రూ.1000 అధికం. ఈ నెల 29 నుంచి ఎల్లమ్మ జాతర బ్రహ్మోత్సవాల్లో టెంకాయలు అమ్ముకోవడానికి వేలంపాటను బుధవారానికి వాయిదా వేశారు. కార్యక్రమంలో దేవాలయం మేనేజర్ రాజేందర్‌రెడ్డి, మాజీ చైర్మన్ వెంకటేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

చిరుత సంచారంపై గాలింపు

కులకచర్ల, ఫిబ్రవరి 17 : గ్రామంలో చిరుత సంచరిస్తుందన్న సమాచారంతో శనివారం కులకచర్ల మండలం సాల్వీడ్ గ్రామస్తులు భయాందోళనలకు గురయ్యారు. గ్రామ సమీపంలో ఉన్న గుట్ట వద్ద చిరుత కొంతమందికి కనిపించిందని గ్రామస్తులు తెలిపారు. వారు వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించడంతో అటవీశాఖ అధికారులు సాయికుమార్‌తో పాటు సిబ్బంది గ్రామానికి చేరుకొని గుట్ట మొత్తం గాలించారు. చిరుత సంచరించినట్లు ఎలాంటి ఆనవాళ్లు కనిపించ లేదని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు

కులకచర్ల, ఫిబ్రవరి 17 : మండల పరిధిలోని పుట్టపహాడ్ గ్రామంలోని కోదండ సీతారామ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఆలయ కార్యనిర్వాహకులు రాఘవేందర్‌రెడ్డి, ధర్మకర్త విశ్వకర్మ రమేశాచార్యుల ఆధ్వర్యంలో శనివారం రథోత్సవం, శకటోత్సవంతో ముగిశాయి.

రూ.50 వేలు ఇచ్చుకో.. దందా చేసుకో

సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఆడియో రికార్డింగ్

పరిగి, ఫిబ్రవరి 17 : మట్టి వ్యాపారం చేసే వ్యక్తికి ఓ స్వచ్ఛంద సంస్థ తరపున పనిచేసే ఓ వ్యక్తి ఫోన్ చేసి నాకు రూ.50 వేలు ఇస్తే.. నీ దందాకు ఎవరూ అడ్డు రాకుండా చూస్తానని మాట్లాడిన ఆడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మండలంలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తి మట్టి దందా చేస్తున్నాడు. ఆ వ్యక్తికి పరిగిలో నివాసముండే ఓ స్వచ్ఛంద సంస్థ పేరిట పని చేసే ఓ వ్యక్తి ఫోన్ చేసి నాకు రూ.50 వేలు ఇస్తే నీ మట్టి దందాకు ఎవరూ అడ్డురాకుండా చూస్తానని హామీ ఇచ్చాడు. ఎస్ఐ, సీఐ, డీఎస్పీ ఉండని.. చివరకు ఎమ్మెల్యే ఉన్నా నీ బండి నడుస్తుందన్నాడు. ఎన్ని డబ్బులు ఇస్తావని అడుగగా.. తన దగ్గర ప్రస్తుతం డబ్బుల్లేవని.. జేసీబీ ఫైనాన్స్ కట్టలేదని, చెక్కు బౌన్స్ అయిందని మట్టి వ్యాపారి చెప్పాడు. నన్ను నీవు మరిచిపోకు.. నిన్ను నేను మరిచిపోనంటూ సదరు వ్యక్తి భరోసా ఇచ్చాడు. చివరకు ఎంత ఇస్తావని అడుగగా రూ.20 వేలు ఇస్తానని మట్టి వ్యాపారి చెప్పగా రూ.30 వేలు ఇవ్వాలని సూచించాడు. ఈ ఆడియో రికార్డింగ్ 20 రోజుల క్రితం జరిగినట్లు సమాచారం. కాగా శనివారం ఈ ఆడియో రికార్డింగ్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

మొక్కలు ఎండిపోకుండా చూడాలి

బొంరాస్‌పేట, ఫిబ్రవరి 17 : నర్సరీల్లో పెంచుతున్న మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని ఉపాధిహామీ ఏపీవో మల్లికార్జున్ నర్సరీ కాపాలదారులకు సూచించారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లోని నర్సరీలను ఆయన సందర్శించి మొక్కలను పరిశీలించారు. ఎండాకాలం సమీపిస్తున్నందున ఎండిపోకుండా మొక్కలకు ప్రతిరోజూ నీళ్లు పోయాలని సూచించారు. హరితహారం నాటికి నాటడానికి మొక్కలు సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

జానకంపల్లిలోని నర్సరీని పరిశీలిస్తున్న ఏపీవో మల్లికార్జున్

తాండూరు ఎమ్మెల్యేకు వ్యాపారుల కృతజ్ఞతలు

పెద్దేముల్, ఫిబ్రవరి 17 : తాండూరు నియోజకవర్గంలోని సుద్ధ ఖనిజాలు, సుద్ధ పరిశ్రమలను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అసెంబ్లీలో మా సమస్యలపై ప్రస్తావించినందుకు పుల్లర్స్ ఎర్త్ మైన్స్, మ్యానుఫ్యక్చరర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. సుద్ధ ఖనిజంపై ఉన్న రాయల్టీ చాలా ఎక్కువ ఉన్నదని, దానిని తగ్గించాలని, లీజులు ఇవ్వడానికి నియమ నిబంధనలు ఎక్కువగా ఉన్నాయని సులభతరం చేయాలని కోరడం శుభ పరిణామమన్నారు.

ఎస్ఐలకు సన్మానం

కులకచర్ల, ఫిబ్రవరి 17 : కులకచర్ల ఎస్ఐగా బదిలీపై వచ్చిన అన్వేశ్‌రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు యువజన సంఘాల నాయకులు, సోషల్‌మీడియా ప్రతినిధులు, గ్రామస్తులు, పోలీసు సిబ్బంది ఘనంగా సన్మానించారు. కులకచర్ల ఎస్ఐగా పనిచేసిన శ్రీశైలం బదిలీకావడంతో ఆయనను కులకచర్ల పోలీసు సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీడీవో లక్ష్మప్పకు ఘన సన్మానం

పెద్దేముల్, ఫిబ్రవరి 17 : ఉద్యోగ జీవితంలో బదిలీ అనేది సర్వసాధారణమని మండల ఎంపీపీ టి.అనురాధారమేశ్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోగా పనిచేసిన లక్ష్మప్పను ఘనంగా సన్మానించి, నూతన ఎంపీడీవో జి.హరీశ్‌కుమార్‌కు స్వాగతం తెలిపారు. అనంతరం ఎంపీపీ టి.అనురాధారమేశ్ ఎంపీడీవో లక్ష్మప్పను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో హరీశ్‌కుమార్, సర్పంచ్ ద్యావరి విజయమ్మ, నాయకులు టి.రమేశ్, శ్రీను, వెంకటయ్య, శాంతప్ప, ఏపీవో నర్సింహులు, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో..

ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మప్పను ఘనంగా సన్మానించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింహులు పెద్దేముల్ మండలం నుంచి సిద్ధిపేట జిల్లాకు ఎంపీడీవో లక్ష్మప్ప బదిలీపై వెళ్లారు. కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం యువజన అధ్యక్షుడు రాములు, నాయకులు మల్లేశం, సంగమేశ్వర్, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

బొంరాస్‌పేట, ఫిబ్రవరి 17 : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఏపీవో మల్లికార్జున్ కోరారు. శనివారం మండలంలోని బొంరాస్‌పేట, చౌదర్‌పల్లి, జానకంపల్లి, బొట్లవానితండా గ్రామాల్లో ఉపాధిహామీ పనులపై ఆయన కూలీలకు అవగాహన కల్పించారు. వేసవిలో ప్రతి గ్రామంలోనూ 50 మందికంటే ఎక్కువ కూలీలు ఉపాధిహామీ పనులకు రావాలని చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వెంకటయ్య, యాదయ్య, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు,కూలీలు పాల్గొన్నారు.

మాకు న్యాయం చేయండి

పూడూరు, ఫిబ్రవరి 17 : భూ వివాదంలో నా భర్తపై దాడి చేసిన వ్యక్తిని చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని వికారాబాద్ జిల్లా ఎస్పీకి బాధితురాలు ఎం.అరుణ ఫిర్యాదులో పేర్కొన్నారు. పూడూరు మండలం రాకంచర్ల గ్రామానికి చెందిన ఎం.గోపాల్ గతంలో సర్వే నంబర్ 54/ఆ/ఆలో ఒక గుంట భూమిని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆ గుంట భూమికి బదులు 14 గుంటల భూమి తమకు ఉందంటూ దౌర్జన్యం చేస్తున్నారని చెప్పారు. ఈ భూ విషయంపై నా భర్త యాదయ్యపై ఈ నెల 6వ తేదీ ఎం.గోపాల్ గడ్డపార